


# తిరిగి చూస్తే తిరుమణి తెరాడు

## పూడిపెద్ది వెంకటరమణయ్య

చీకటి! గాఢాంధకారం. అప్పుయ్యో, ఎలాగు? నా గదిలోకి నేను వెళ్ళను. ఏమయితే అదే కానీ!... కళ్ళముందర ఏవో తైతక్కలాడుతున్నాయి! నావంట్లో ఏతొండో బరబరా ప్రాకుతూన్నట్టుంది. కాళ్ళు తేలి పోతున్నాయి. ఒళ్ళంతా విరుసూదులతో పొడుస్తూన్నట్టుంది. ఆ! ప్రయోగమేనూ! అనుమానం ఏమిటి? ఎంతఘోరం!— నేనేంచేసేను!— బ్రతికుంటే బలుసాకయును. చెరువుగట్టుకుపోయి తిరుగు బండిమీద మావూరు పోతాను.

వడి వడి పరుగెత్తుతూంది. త్రోవలో ఏముందో లక్ష్యంలేకుండా. కన్నులంగా చూచింది మనో. ఏంనిలు కడుంటుంది? ఆబండీలో ఒక్కరితా ఒంటు బంగారంతో కూర్చుంది. ఏంపోయినా సరేగాని ప్రాణాలు మాత్రం మూచిమూచి ఒకళ్ళ కొప్ప చెప్పలేదు గదా.

నానాన్న అమ్మ తిరిగివచ్చి శాననికోప్పడతారు కాబోలు. కోప్పడనీ నాకొళ్ళు మరిగి పోతూంది. ఇలా పడుక్కుంటూ నిందులో. బండి ఎప్పటికి వెళితే అప్పటికి వెళ్ళని— ఊఁ!...ఊఁ!"

బండినా డావూరువాడే. మైనులు గాన్నె రుగును కూడాను. వాండిధర్మమా అనిత్రోవలో ఏ ఆపదా రాకుండా తిన్నగా తోలుకెళ్ళి బండి వాళ్ళ వాకట్లోనే నిలబెట్టేడు. లోపల నుండి సోమిదేవమ్మ బిరబిరా వచ్చిబండిలో కాశ్చర్యంగా చూచి "ఏంమీనం! ఏమిటి? ఏమిటి?" అని అరచింది.

మీనాక్షి కన్నులు విప్పి తల్లినిచూచి బావురని యేడ్చింది.

సోమి:—ఏమిటే! ఏమొచ్చింది? ఇలాగా! (అంటూ బండిలో నుంచి కూతురునందుకొంది) ఆమె ఒళ్ళు పొక్కిపడుతూంది. ఆమె ఉండి ఉండి త్రుళ్ళి పడుతూంది.

ఏంమీనం! జ్వరంవచ్చిందా! మీనా?

జ్వరమేమిటమ్మా! పిశాచులు దయ్యాలు! నన్ను వెంటాడుతున్నాయి. ఆ మంత్రాలు విని నాకు గుండె విడిపోయింది.

సోమి:—(మీనాన్ని మెల్లగా బండి దింపి నగలన్నీ సరిచూస్తూ) ఏంమంత్రాలమ్మా! ఎక్కడ?

మీనం:— నా పడక గదిలో... నా దగ్గిర... నా కన్నులతో... నా చెవులలో! అమ్మా! నా కేందారి? అమ్మో! అమ్మో తలుచుకుంటే గుండే దడుక్కు మంటూంది.

ఇద్దరూ లోపలకు వెళ్ళేరు. మీనాక్షి మంచంమీద పడుక్కుంది దగ్గరా కాళ్ళు చేతులు ముడుచుకొని. సోమిదేవి ప్రక్కలో కూర్చుని.

"నీ గదిలోకెవరువచ్చేరే?" అన్నది.

మీనా :—వాళ్ళ గదిలోకే నేను వెళ్ళేనమ్మా! అమ్మా! అమ్మా! మీదను చెయ్యివేసి గట్టిగా అదిమి పట్టుకో!

సోమి :—మీనం! భయంలేదు కొంచెం ధైర్యం తెచ్చుకో. హోమకుండంలో విభూతి పెడతాను నొసట. మనయింటి కే పిశాచాలు రావు... తాపీపడి జరిగిందేదో చెప్పు. మీనాన్న యింటికి వచ్చేక ఇంద్రాక్షి చెప్పిస్తాను.

మీనం ఎండిపోతూన్న పెదవులు నాలుకతో తడుపు కొంటో ఎఱ్ఱపడ్డ ముక్కు పుటా లెగుర వేస్తూ.

నన్నక్కడ... మా అత్తవారింట్లో...... కాదు...... దయ్యాల కొంపలో... ఆ పిశాచాల పెట్టిలో పారేసి వచ్చేవా? అమ్మా! ఆరాత్రి నేను మా అత్తగారి వెనకనే పడుక్కున్నాను—ఏవో పాడు కలలు వచ్చేయి. బాబు వీధిలో కెళ్ళేడని మా అత్తగారు గట్టిగా రెండుమూడు సార్లనుకొంది. ఔను కాబోలు ననుకొన్నాను—వాళ్ళ పడకగది చూచేవా?

సోమి:—నేనెక్కడ చూచేనమ్మా! ఏమో లోక మోపాడో అని నిన్ను మలిసారెదిగ్గ బెట్టివచ్చేను. వాళ్ళ నట్టింట నిలబడ్డానా? పచ్చిమంచి నీళ్ళయినా త్రాగేనా?

మీనా:—(కన్నీరు రాలుస్తూ) ఆ యింటి పడమరవైపు పాకగది వుంది. దానిని వాళ్ళు 'పడమట గది' అంటారు. అందులో పందిరి మంచం బల్లా—ఓ పెట్టె ఇంకా ఏవేవో ఉన్నాయి. ఆ యెడంచేతివైపు మూలనొక కావిడి పెట్టి లాటిదుంది!...గట్టిగా నన్నదిమి పట్టుకో అమ్మా!... వాళ్ళు మనుష్యులు కారు! నరభక్షకులమ్మా! అబ్బ! చూచేవా ఎలాగు వణుకు వస్తూందో!

సోమిదేవి కొంచెం కుండం విభూతి తెచ్చి మీనాక్షి మొగాన పెట్టి ప్రక్కమీద చల్లింది.

మీనం:—(సర్దుకొని తాపీపడి)—అయితే ఆ పెట్టి ప్రక్క నొకచాప పరచి ఉంది. రాత్రి బాగా ముదిరింది. నేను ఒకచేత పాలచెంబూ ఒక చేత నీళ్ళచెంబూ పట్టుకొని మా అత్తగారి వెనుక ఆ గదిలోకి వెళ్ళేను.

"బాబు వీధిలోనుండి వచ్చే వేళయింది మీనాక్షీ! నీకు నిద్రవస్తే ఆ మంచంమీద పడుకో. తప్పు లేదంది. తలుపుచేరేసుకొని ఆవలకు వెళ్ళిపోయింది. నేను చేతులలో చెంబులు మంచంక్రింద పెట్టి మంచంమీద పడుక్కుందికి జంకేను. అందాకా అక్కడ చాపలో పడుక్కున్నాను. కళ్ళిప్పి ఆ గోడలబొమ్మలు చూచేనమ్మా! (కన్నులు గట్టిగా మూసుకొని) అవిదిసమొలతో ఉన్న ఆడువాళ్ళ బొమ్మలమ్మా! అదంతా సింగార మనుకున్నాను. నాకేం తెలుసునూ? ఆ బొమ్మల ఒంటిమీద ఒక దారపు పోచయినా లేదమ్మా—అడివిజాతి వాళ్ళలాగున్నాయి వాళ్ళ అకారాలు నేనలా ఆలోచించుకుంటూ పడుక్కుంటే నిద్రపట్టిపోయింది.

ఏదో చప్పుడయితే తెలివివచ్చింది. లేచేను. సిగ్గుచేత కళ్ళు విప్పకుండా ముడుచుకొ కూర్చున్నాను. కొంచెము సేపయిన తర్వాత కూర్చోలేక లేచి నిలుచున్నాను. మంత్రా లెవరో చదువుతూన్నట్లు వినిపించింది. కొంచెం కళ్ళు విప్పేను. అమ్మో! గుండె యెలా కొట్టుకుంటూందో చూడమ్మా! ఆ తలుపు చేరేసీ! నువ్వింకా నాదగ్గరా కూర్చో!

సోమి:—ఏమయింది తరువాత.

మీనా:—ఆ పెట్టిదగ్గర పీఠమరం బిగించి కూర్చున్నారు.

సోమి:—ఎవరు? నీ పెనిమిటేనా?

మీనా:—మరెవరు? కన్నులు బాగా విప్పి ముందున్న దేనివైపో నిదానించి చూస్తున్నారు. మంత్రాలు చదువుతున్నారు. అదేమిటో అని నేనటు తలత్రిప్పి చూచేను. ఏముంది! ఎముంది! అమ్మో! అమ్మో! చూడమ్మా ఎవరో పాంకోళ్ళు తొడుక్కొవస్తూన్న చప్పుడౌతూంది!

సోమి:—(అటూయిటూ చూచి) లేదే!


మీనా:—చప్పుడలా వినిపించింది. నీకు వినబడ లేదూ?

సోమి:—నాకే చప్పుడూ వినబడలేదు ఏమిటుందక్కడ?

మీనా:—అదా? అదేమిటి? అవి! పెద్ద యెముకలమ్మా!

సోమి:—(ఆశ్చర్యంలో) ఎముకలా?

మీనా:—ఎముకలులోకి, అమ్మా! ఆ పుర్రె కన్నపు గ్రుడ్లతో పెదవులులేని యిగిలింపు పండ్లతో నా వేపే చూచింది. మీద కరకబోయింది!...అప్పుడే ఎవరైనా



(చేతిలో కొన్ని......దేవత నాహ్వానం జేస్తున్నారు)

ఒలిచేసి మాంసం తీసేశారు కాబోలు అవన్నీ ఆ దీపపు వెలుగులో తడి తడిగా మెరుస్తున్నాయి. ఆయన యేదో దీక్షగా ఆ యెముకలమీద వ్రాస్తున్నారు. చేతిలో కొన్ని ఒళ్ళో కొన్ని యెముకలు పెట్టుకొని దేవత నాహ్వానం జేస్తున్నారు. మిలమిలా మెరిసే కళ్ళతో ఒకేమంత్రం పదేసిసార్లు ఉచ్ఛరిస్తున్నారు....ఉండు—ఉఁ!...ఉఁ! మరేటు చూడలేకపోయి కన్నులు మూసికొని గోడలవైపు తలత్రిప్పుకొన్నాను. కళ్ళు విడిపోయినాయి. ఆ దిసమొల బొమ్మలాడడం మొదలు పెట్టేయి. ఆ బొమ్మలు వాళ్ళు ఒబ్బుకొని తినేసిన వాళ్ళవమ్మా! ఎంద రాద వాళ్ళను చంపుకొతిన్నారో నేను చెప్పలేను. అంతా యౌవనంలో ఉన్నవాళ్ళేనమ్మా! ఎంత పాపం ఎంత ఘోరం! వాళ్ళ తలిదండ్రు లెంత యేడుస్తున్నారో వాళ్ళ కోసం.—అమ్మా! నాన్న నన్ను నరమాంస భక్షకుల వాత పడేశాడేమమ్మా? నువ్వైన నావద్దన్నావు కావు. ఈ ఆలో

చనలలోపడి నేనొళ్ళు మరచిపోయాను. నా చర్మం ఎవరో బలిచేస్తూన్నట్టు చిమచిమలాడింది. నేను త్రుళ్ళి పడిలేచేను. నన్ను చూడేలేదు—అదే ధ్యానంతో మంత్రాలేకగుణు వెడుతున్నారు. ఇంకేముంది. ఆ మంత్రం పునశ్చరణ అయేసరికి నేను మూర్ఛపోయి వాళ్ళకు వశ్యమై పోతాను. అప్పుడు వాళ్ళు నన్నొలుచుకో తినేస్తారు.... నాకు కొంచెం ధైర్యంవచ్చి మెల్లగాలేచి ఎలాగో ఈవల పడ్డాను. తరువాతేంజరిగిందో మరిచెప్పలేను.—అమ్మా అలాదూరంగా వెళ్ళిపోకు! దగ్గరం రా! నా కళ్ళల్లో ఆ దిగంబరులు నాట్యమాడుతున్నారమ్మా! ఏలాంగూని వాళ్ళ పాపాలు నన్ను వెంటాడుతాయూని నాన్ననడిగి ఏదేనా రక్షరేకు కట్టించమ్మా!

సోమి:—నీకేం భయంలేదు లక్ష్మీ! నువ్వు ఋరివాళ్ళింటికి వెళ్ళవద్దు. అన్నయ్య ఉన్నాడు కాడా? నువ్వా ఉంటావు—రెండో కొడుకువి. బెంగ పెట్టుకోకు ఆ రాక్షసుల దగ్గరకు మరి వెళ్ళవద్దు!


కోనేటిరావు, మీనాక్షి అన్న, పొలంనుండి ఇంటికి వచ్చేడు. తల్లిమాటలు విని, "ఏ రాక్షసులమ్మా?" అన్నాడు—సోమిదేవి ఆకథంతా చెప్పింది. కోనేటిరావు విరగబడి నవ్వేడు.

సోమి:—గాడిదా! నీ నవ్వేమిటిరా చెల్లిని పట్టుకొని వాళ్ళు బలిచేసికో తినేబాంతేను! అదుగో చూడు ఎంత ఉష్ణంతో పడుస్కుందోను?

కోనేటి:—(నవ్వాపికొని) అయ్యో అదేమిటమ్మా! అతడు మెడికలు స్టూడెంటూ!

సోమి:—వాం కొమికలు సూదంటు కాడా? మరి వాళ్ళింటికి మీనాన్ని పంపను. పంపను గాక పంపను.

ఇతర మందులను చూచి మోసపోకుడు!




అన్ని స్థలములలో కోట్లానుకోట్లు విక్రయింపబడును.

అమృతాంజనం డిపో,

మద్రాసు, బొంబాయి, కలకత్తా.